మనం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి - మంచిర్యాల - కొమురంభీమ్
సోమవారం | 9 | అక్టోబర్ | 2023 | పేజీలు : 7

## మైనార్టీల విద్యాభివృద్ధికి
# అత్యధిక ప్రాధాన్యం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్ కుమార్




సిరిసిల్ల అర్బన్, అక్టోబర్ 8 (మనం న్యూస్): సిఎం కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల నియోజ కవర్గంలోని మైనార్టీ లబ్ధిదారులకు ఆర్థిక సహాయ పథకం కింద 120 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఒక కోటి 20 లక్షల రూపాయలను అందజేశారు. అలాగే పేద మైనార్టీ మహిళలకు 425 మందికి ఒక్కొక్కరికి పదివేల విలువగల 425 కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక సిఎం కేసిఆర్ మైనార్టీల కోసం పెద్ద ఎత్తున గురుకులాలు స్థాపించారనీ చెప్పారు. నియోజకవర్గానికి  ఒక్క మైనారిటీ గురుకులం పెట్టారన్నారు. మైనార్టీ బాలబాలికలకు ఐదు నుంచి డిగ్రీ వరకు గురుకులాల ద్వారా ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నారన్నారు. ఇందు కోసం ఏటా ఒక్కో విద్యార్థి పై ప్రభుత్వం ఒక లక్షా 20 వేలను ఖర్చు చేస్తుందన్నారు. అన్ని సదుపాయాలతో కూడిన మైనార్టీ గురుకులాల్లో చదివే బాల బాలికలకు మంచి విద్యా బోధన ఉందన్నారు. ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ,బిసి గురుకులాలలో సీట్లకు విపరీతమైన డిమాండ్ ఉండగా మైనార్టీ గురుకులాలకు  తమ పిల్లలను పంపించేందుకు ఆసక్తి చూపించడం లేదన్నారు. ఫలితంగా కొన్ని మైనారిటీ గురుకులాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయ న్నారు. మైనార్టీలు చదువు ప్రాధాన్యతను గుర్తించి తమ పిల్లలను ముఖ్యంగా బాలికలను గురుకులాల్లో చేర్పించాలన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా ప్రత్యేక చొరవ తీసుకొని మైనార్టీ గురుకులాలు అన్ని సీట్లు భర్తీ అయ్యేలా చూడాలన్నారు. స్వ రాష్ట్రం తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ వారి అభివృద్ధి సంక్షేమం కు కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 కళాశాలలు మాత్రమే ఉండగా 350 మెడికల్స్ సీట్లు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 60 ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఏర్పాటు ఫలితంగా ప్రతి ఏడ తెలంగాణ ప్రభుత్వం పదివేల మంది డాక్టర్లను తయారు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణా రాఘ వ రెడ్డి, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, టేస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆకునూరి శంకరయ్య, రైతు బంధు సమితి అధ్యక్షులు గడ్డం నర్సయ్య , జెడ్పీటీసీ మంజుల, ఎంపిపి మానస, మైనార్టీ శాఖ ఓఎస్డీ సర్వర్ మియా, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికులకు
# రూ.85వేలు దీపావళి బోనస్



మంచిర్యాల, అక్టోబర్ 8 (మనం న్యూస్ ): బొగ్గు గని కార్మికులకు ఈ ఏడాది 85వేల రూపాయల దీపావళి బోనస్‌ను చెల్లించనున్నారు. ఈ మేరకు ఆదివారం న్యూ దిల్లీలో కోల్ ఇండియా, జాతీయ సంఘాలతో ద్వైపాక్షిక సమావేశం ఒప్పందం కుదిరింది.

కోల్ ఇండియా కార్యాలయంలో జరిగిన ఈ చర్చల్లో జాతీయ సంఘా లైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టీయుసి, బిఎమ్మెస్, హెచ్ఎంఎస్ యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. అయితే ఈ ఏడాది లక్షా 20వేల రూపాయల బోనస్‌ను అందించాలని సంఘాల సభ్యులు ప్రతిపాదన పెట్టగా, గత ఏడాది కంటే 8వేల 500 రూపాయలు పెంచిన యాజమాన్యం మొత్తం 85వేల రూపాయల బోనస్‌ను అందించనున్నట్లు ప్రకటించింది.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### - సంక్షేమంలో తెలంగాణ నెంబర్ వన్

### - పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి

సుల్తానాబాద్,అక్టోబర్ 08,మనం న్యూస్ : భారత రాష్ట్ర సమితి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని కనుకుల,రామునిపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించి రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీర్ రాష్ట్రంలో అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు.ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రంలో పర్యటించి ఇక్కడ పథకాలను గమనించి ఆయా రాష్ట్రాల్లో అమలు చేయడమే తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. సంక్షేమ పథకాల అమల్లో ప్రపంచంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. గత పాలకుల హయాంలో పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని గత తొమ్మిదేళ్లలో అభివృద్ధి చేసి రాబోయే ఎన్నికల్లో మరోసారి ఓటు వేయాలని అడుగుతున్నామన్నారు.



మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మితే మూడు గంటల కరెంటు మాత్రమే  వస్తుందని,బిఆర్ ఎస్‌కు ఓటు వేస్తే మూడు పంటలు పండుతాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశారన్నారు. గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపామన్నారు. అధికారంలో ఉన్న నాడు ఏమి చేయలేని దద్దమ్మలు ఎన్నికల్లో మిగతా 2లో..

# ముస్లిం మైనారిటీ సంక్షేమానికి కెసిఆర్ కృషి



## ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 8 (మనం న్యూస్): రాష్ట్రంలోని ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆదివారం 20వ డివిజన్‌లో ముస్లింల ఖబరాస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల ఎవరు ముస్లిం ఖబరస్థాన్ నిర్మాణానికి చొరవ చూపలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే సకల వర్గాల సంక్షేమం సాధ్యమవుతుందని,20 లక్షల రూపాయల నిధులతో ముస్లిం ఖబరస్థాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. రామగుండం దశాబ్ది ప్రగతి యాత్ర సభ ప్రసంగంలో రాష్ట్ర మంత్రి కేటీఆర్ రామగుండాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారని తెలిపారు. రామగుండం అభివృద్ధి కోరుకునే వారంతా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలిచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్,నాయకులు హఫీజ్, అల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనే ఆయుధంతో ముదిరాజ్ సత్తా చాటుతాం

## ముదిరాజ్ సంఘ నాయకులు



ఇల్లందకుంట మనం న్యూస్: హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరుగుతున్నటువంటి ముదిరాజుల ఆత్మగౌరవ భారీ బహిరంగ సభకు ఇల్లందకుంట ,జమ్మికుంట మండలాల నుంచి వేలాదిగా ముదిరాజులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ముదిరాజ్ మహాసభ ఇన్చార్జ్ జెకె మాట్లాడుతూ ఓటు అనే ఆయుధంతో ముదిరాజులు సత్తా చాటుదాం తరతరాలుగా ముదిరాజులను అనుగదొక్కుబడుతూ రాజ్యాంగ ప్రతిఫలాలు అందకుండా చట్టసభలో ప్రాతినిద్యం లేకుండా ముదిరాజు జాతిని నిర్వీర్యం చేశారని, రాజ్యాంగం పరంగా రావాల్సినటువంటి రిజర్వేషన్లను కూడా పక్కకు పెట్టి ముదిరాజ్ జాతికి తీవ్రమైన అన్యాయం చేశారని, ఈ రాష్ట్రాన్ని ఏలుతున్నటువంటి ప్రభుత్వాలు, పార్టీలు గాని దామాషా ప్రకారం రావల్సినటువంటి హక్కులను అవకాశాలను తొక్కి పెడుతూ తీవ్రమైనటువంటి అన్యాయం చేశారని తెలి పారు. ఎవరైతే ముదిరాజ్ జాతిని ముదిరాజ్‌లకు రావల్సిన హక్కు లను ,ప్రతిఫలాలను దక్కకుండా చేశారో వారికి రానున్న రోజుల్లో తమ పదునైటువంటి ఓటు అనే ఆయుధం ద్వారా తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి జెకె, మండల కో ఆర్డినేటర్ గొడుగు రాజయ్య, రెడ్డి సారంగం, రాజు, సాంబరాజు, వేమ రవి, మూడేడ్ల శ్రీను, రమేష్ యామ శీను, శానవేన శీను, యామ రవి, బండారి సాగర్ ,గరిగంటి శ్రీధర్, నిమ్మల రమేష్, బంజారా రమేష్,పాలెపు నరసన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




నస్పూర్, అక్టోబర్ 8 (మనం న్యూస్): స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1997– 98 బ్యాచ్ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాలలోని రామసుధ రెసిడెన్సి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 25 ఏళ్ల అనంతరం కలిసిన పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు శంకర్ రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 సంవత్సరాల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకొని ఈ కార్యక్రమానికి పిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. తమ దగ్గర చదివిన విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అంటూ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్గనైజర్లుగా పని చేసిన గడ్డం సత్య గౌడ్, సురిమిళ్ళ రాజశేఖర్, బండం గోపాల్, ముద్దసాని రమేష్, పెట్టం తిరుపతి, చిందం చంద్రశేఖర్ల ను ప్రత్యేకంగా అభినందించారు.



# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

లబ్ధి పొందేందుకు అస్యతపు ప్రచారాలు చేస్తారన్నారు. పెద్దపల్లి ప్రజలు దొంగ మాటలు నమ్మే పరిస్థితి లేదని మూడోసారిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యేగా మూడోసారి అవకాశం ఇవ్వా లని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ ఆరు గ్యారెం టీ స్కీములను దొంగ ప్రచారం చేస్తుందని,అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో దమ్ముంటే రైతుబంధు ,రైతు బీమా,దళిత బంధు,కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ లాంటి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలాజీరావు,మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్‌చందర్‌రావు ,మార్కెట్ చైర్మెన్ బుర్ర మౌనిక శ్రీనివాస్,కన్వీనర్‌లు మైలారం నారాయణ, దీకొండ భూమేస్, సర్పంచ్ పోలు అంజయ్య,ఉపసర్పంచ్ రమణి అశోక్ ,గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మ రాజేశం,శివ,వాసు అయ్యాగారు, డైరెక్టర్ కర్రే కుమారస్వామి,బీసీ మండల కన్వీనర్ గరిగంటి కుమార్‌బాబు,డైరెక్టర్ మాచర్ల అశోక్,మీస శ్రీనివాస్,నూనె కుమార్,రమేష్,సాయిలు,తాళ్లపెల్లి మనోజ్‌గౌడ్,గ్రామపాలక వర్గం,తో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ హయాంలోనే ముదిరాజ్‌ల అభివృద్ధి

## ముదిరాజ్ మహాసభ



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 8 (మనం న్యూస్): సిఎం కెసిఆర్‌తోనే ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి జరిగిందని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య అన్నారు. ఆదివారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఐక్యత కోరుకుంటే ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ బిజెపికి కాసాని జ్ఞానేశ్వర్ టిటిడిపిలకు రాజీనామాలు చేయాలన్నారు. ముదిరాజ్‌లను కెసిఆర్‌కు దూరం చేయడానికి కొంతమంది కుట్రలు పన్నుతున్నారని ముదిరాజులను కెసిఆర్ కు దూరం చేయడం ఎవరి తరం కాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముదిరాజ్ ల చిరకాల వాంఛ అయిన మత్స్యకారులుగా గుర్తింపునివ్వడమే కాకుండా ముదిరాజ్ ల జీవనాధారాలైన చెరువుల పునరుద్ధరణ చేసి ఉచిత చేపపిల్లలు ఇచ్చి సబ్సిడీ వాహనాలు కూడా ఇవ్వడమే కాకుండా మత్స్య కార బీమాను 2 లక్షల నుండి 6 లక్షలకు పెంచి ముదిరాజ్ బంధు అయ్యారన్నారు. స్వార్థంతో ముదిరాజ్ లను విచ్ఛిన్నం చేసే చర్యలను గమనించి విద్యావంతులు మేధావులు యువత మన జాతిని సరైన దిశలో పయనించడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుడ్డేల్లుల రాజేష్, దండబోయిన స్వామి ముదిరాజ్, గోస్కుల శ్రీనివాస్, రాజన్న, వి.రాము, కుమార్, పి.శ్రీధర్, రాజ్ కుమార్, సమ్మయ్య, కొమురయ్య పాల్గొన్నారు.

# పివి జిల్లా ఏర్పాటు చేయాలని వినోద్ కుమార్‌కు వినతి



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 8 (మనం న్యూస్): హుజురాబాద్ కేంద్రంగా పివి జిల్లా ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి సహకరించాలని కోరుతూ పివి జిల్లా సాధన సమితి జేఏసీ నాయకులు ఆదివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏర్పాటు విషయాన్ని సిఎం కెసిఆర్ దష్టికి తీసుకొని వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి జిల్లా సాధన సమితి జెఏసి నాయకులు, సామాజిక సహాయకర్త వర్ధిని రవీందర్‌రావు, వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి, ఎండి. ముజాహిద్ హుస్సేన్, వేల్పుల ప్రభాకర్, చందుపట్ల జనార్ధన్, బీమోజు సదానందం, పొడి శెట్టి వెంకట్రాజం, తులసి లక్ష్మణమూర్తి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రిటైర్డ్ కార్మికులకు ఈ నెల 20 లోపు ఏరియర్స్ వాటా చెల్లింపుకు అంగీకరించిన డైరెక్టర్

మంచిర్యాల, అక్టోబర్ 8 (మనం న్యూస్): పదవీ విరమణ చేసిన కార్మికులకు చెల్లించాల్సిన 11వ వేతన ఏరియర్స్, సింగరేణిలో లాభాల వాటాలను ఈ నెల 20వ తేదీలోపు చెల్లించేందుకు డైరెక్టర్ బలరాం అంగీకరించారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తెలిపారు. సింగరేణి భవన్‌లో సింగరేణి యాజమాన్యం, 13 సంఘాలు కలిసి జరిగిన సమావేశంలో కొన్ని అంశాలపై చర్చ జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల్లో వాటా కనీసం ఐదు వేలు ఇవ్వాలని అన్ని సంఘాలు కోరినట్లు, అందుకు గాను 15 కోట్ల రూపాయలు సింగరేణి కంపెనీ కేటాయించాలని యాజమాన్యాన్ని కోరగా డైరెక్టర్ బలరాం సానుకూలంగా స్పందించారన్నారు . మైనింగ్ స్టాఫ్, టెక్నీషియన్స్, ఈపీ గ్రేడ్, ఈపీ ఆపరేటర్లకు కూడా సర్ఫేస్‌లో తగిన ఉద్యోగం ఇవ్వడానికి త్వరలో సర్కులర్ జారీ చేస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నేటి నుంచి కిసాన్ గ్రామీణ మేళా



కరీంనగర్, అక్టోబర్ 8 (మనం న్యూస్): బిజెపి సీనియర్ నాయకులు, కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పోల్సాని సుగుణాకర్ రావు ఆధ్వర్యంలో 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించతలపెట్టిన కిసాన్ గ్రామీణ మేళా సోమవారం నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా మేళా నిర్వహణ కోసం స్థానిక పద్మనాయక కళ్యాణ మండపంలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. గత సంవత్సరం నవంబర్ 3,4,5 తేదీలలో తొలి సారిగా నగరంలో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహించి కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సుగుణాకర్‌రావు, ఇప్పుడు రెండో సారి మేళాను నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేళా సందర్భంగా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన వంగడాలు, ఆధునిక పనిముట్ల ప్రదర్శనతో పాటు రైతు గ్రామీణ ఆర్థిక ప్రజల అభివృద్ధికై పలు విషయాలపై చర్చ గోష్టిలు, ఉపన్యాసాలు ఆయా రంగాలకు చెందిన నిష్ణాతులతో ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా మొదటిరోజు పంటలకు సంబంధించిన పలు అంశాలపై చర్చ నిర్వహించనున్నారు. అధిక పంట పండించడం, ప్రాసెసింగ్, ప్యాకింగ్ ద్వారా విలువను జోడించి అధిక లాభాలకు అమ్ముకొని లాభాలు గడించడం, వరి పత్తి పంటలే కాకుండా ఇతర పంటలలో అధిక లాభాలు గడించడం, పండ్ల తోటలు, పామాయిల్, చేపల పెంపకం, గొర్రెల పెంపకం, పాల ఉత్పత్తిల ద్వారా రైతులు ఆర్థిక ప్రగతి సాధించే అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ విషయమై అనుభవజ్ఞులైన రైతులతో స్థానిక రైతులకు వివరించనున్నారు. అదే విధంగా మహిళా సంఘాల ఉత్పత్తులు మార్కెట్ సౌకర్యాల గూర్చి చర్చించనున్నారు. వ్యవసాయ రంగంలో ఇటీవల వచ్చిన పనిముట్లు, యంత్రాలను తక్కువ ధరకు అమ్మనున్నారు. గ్రామీణ ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ఈ కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహించనున్నారు. ఈ మేళాలో రైతు నాయకులు ప్రధానమంత్రి ఎంఎస్‌పి కమిటీ సభ్యులు పాషా పటేల్ (మహారాష్ట్ర), బినోద్ ఆనంద్ (ఢిల్లీ), సాధారణ రైతులతో ఈ మేళాను ప్రారంభించనున్నారు. ఈ కిసాన్ గ్రామీణ మేళాలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్ ,వరంగల్, మెదక్ జిల్లాల నుండి రైతులు పాల్గొననున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో శ్రమదానం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 8 (మనం న్యూస్): రామకృష్ణాపూర్ పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలిగించారు. అనంతరం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల శ్రీనువాస్, పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనువాస్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కల వల్ల దోమలు, విష పురుగులు సంచరించి అనేక రోగాలకు కారణమవుతాయి కాబట్టి వాటిని తొలగించమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎల్పుల సత్యనారాయణ, బంగారి ప్రసాద్, బూత్ అధ్యక్షులు బైర మల్లేశ్, కుర్మ భీమేష్, గుడిసెల తిరుపతి, సుంకరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గంట మహిపాల్ పరామర్శించిన అరేపల్లి మోహన్



శంకరపట్నం,సెప్టెంబర్08( మనం న్యూస్): శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో శంకరపట్నం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంట మహిపాల్ పెద్ద నాన్న గంట రామస్వామి మరణించగా వారికి పెద్దకొడికై నిప్పు పెట్టిన గంట మహిపాల్ ను ఆదివారం మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్ పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యపై రోడ్డెక్కిన ముల్కనూర్ రైతులు



చిగురుమామిడి, అక్టోబర్ 8 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 24 గంటల విద్యుత్‌నందించడంలో విఫలమైందని పేర్కొంటూ మండలంలోని చిన్న ముల్కనూరు గ్రామానికి చెందిన రైతులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ 24 గంటల పాటు విద్యుత్ నందిస్తున్నట్లు ప్రకటించుకుంటున్న బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం నాలుగు గంటల పాటు కూడా విద్యుత్ నందించడం లేదన్నారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో చేతికి అంది వచ్చే దశలో పంటలు నాశనమవుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు కనీసం త్రీఫేస్ కంటిన్యూగా రోజుకు నాలుగైదు గంటలు కూడా అందజేయడం లేదని, ప్రతిరోజు కోతలు విధిస్తూ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్‌కు ఝలక్ .. రాజీనామా చేయనున్న

# నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ ...?

### బిఆర్ఎస్ నుంచి బహుజన్ సమాజ్ పార్టీలోకి



మంచిర్యాల, అక్టోబర్ 8 (మనం న్యూస్ ): మంచిర్యాల నియోజవర్గం బిఆర్ఎస్ నేత ఆ పార్టీకి ఎన్నికల వేళ ఝలక్ ఇచ్చారు. జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్ ఆ పార్టీని వీడి బహుజన్ సమాజ్ పార్టీలోకి చేరనున్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ను ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి కలిసి చర్చలు జరిపారు. బహుజన్ సమాజ్ పార్టీలోకి చేరనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ కారులను పట్టించుకోవడంలేదని, ఇక్కడ మళ్లీ వెలమ సామాజిక వర్గానికే టికెట్ ఇచ్చి, బిసి లకు అన్యాయం చేసిందని, దీన్ని నిరసిస్తూ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం ప్రస్తుత ఎన్నికలు సమీస్తున్న వేల బిఆర్ఎస్‌కు కొంత మేరకు నష్టమే అని చెప్పాలి. బిసి నినాదంతో మంచిర్యాల ఎమ్మెల్యే టికెట్ ను తోట శ్రీనివాస్ ఆశిస్తున్నారు. మున్నూరుకాపు వర్గానికి చెందిన ఆయన గత రెండు మూడు సంవత్సరాలనుంచి నుంచి బి సి కోటాలో టికెట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. బిసిల ఘర్జన పేరున బిసి కులాలను మంచిర్యాల నియోజకవర్గంలో ఒక్క వేదిక మీదకు తీసుకు వచ్చి తద్వారా ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ నుంచి ఈ సారి వెనుకబడిన సామజిక వర్గం అభ్యర్థి కి టికెట్ కోసం చేసిన ప్రయత్నాలు పలించలేదు. బిఆర్ఎస్ పార్టీ ఈ దఫా కూడా ప్రస్తుత ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు కే టికెట్ ఇయ్యడంతో బిసి కులాల ఆశావాహులు ఖంగుతిన్నారు. రాజ్యాధికారం రావాలంటే, బిసిల సత్తా ఏమిటో చూపించాలంటే ఎదో ఒక ప్లాట్ ఫారం నుంచి పోటీ చేయక తప్పదని భావించిన వైస్ చైర్మన్ తోట శ్రీనివాసు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాచేసి బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా బరిలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నియోజక వర్గంలో పెరిక తర్వాత మున్నూరు కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. దాంతో పోటీకి తానె చేస్తా నంటూ ఇటీవల శ్రీనివాస్ తన సామాజిక కులస్తులతో సమావేశం పెట్టుకుని వారి అభిప్రాయాలను తీసుకుని వారి ఆలోచనలు,సహకారం మేరకు పోటీ చేయడానికి ముందడుగు వేస్తున్నట్లు భావించవచ్చు నియోజవర్గం లో ని పలు మండలాలు, గ్రామాలు,పట్టణాలను ఇదివరకే తన అనునాయులతో తిరిగారు. తనకున్న పరిచయాలతో, ఖచ్చితంగా బిసి నినాదంతో గెలుస్తానన్న నమ్మకం ఒకటి కాగా, స్వతంత్ర అభ్యర్థిగా కాకుండా ఏదైనా రాజకీయ పార్టీ గుర్తు మీద అయితే బాగుంటుదని బహుజన్ సమాజ్ పార్టీని ఎంచుకున్నారు. మరి ఈయన పార్టీని వీడకుండా బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు ఈయనను పిలిచి బుజ్జగింపులతో చల్లబరుస్తారా లేదా ఒక అంశం అయితే ఈయన భవితవ్యం ఎలా ఉంటుందో అనేది మరో అంశం.

## సింగరేణి వార్షిక క్రీడలను ప్రారంభించిన జిఎం



నస్పూర్,అక్టోబర్08 (మనం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియా లోని ప్రగతి మైదానంలో జిఎం సంజీవరెడ్డి వార్షిక క్రీడ ప్రారంభించారు .ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు ఉద్యోగులు విధులు నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. శ్రీరాంపూర్ స్థాయి నుండి సింగరేణి స్థాయి ఆపై కోలిండియా స్థాయిలో ప్రతిభను కనబరిచి సంస్థకు మంచి పేరు తేవాలని కోరారు.జిఎం క్రీడాకారులతో మమేకమై ఉద్యోగులను ప్రోత్సహించారు .ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం కే రవికుమార్ పర్సనల్ ఇంచార్జ డీజీఎం రాజేశ్వరరావు. స్పోర్ట్స్ సెక్రటరీ పాలకుర్తి రాజు, సూపర్వైజర్ చాట్ల అశోక్, కోఆర్డినేటర్ తోట సురేష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ



లక్షెట్టిపేట్, అక్టోబర్ 8 (మనం న్యూస్)ః బిజెపి జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్‌రావు ఆధ్వర్యంలో ఆయన సతీమణి స్రవంతి స్థానిక ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకులతో కలిసి ఆదివారం బతుకమ్మ కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగను మహిళలంతా ఆనందోత్సాహాలతో ఉత్సాహంగా జరుపుకోవాలన్నారు. విజయదశమి అంటే చెడుపై మంచి విజయం సాధించడమన్నారు. బిఆర్ఎస్ అవినీతి పరిపాలనను అంతం చేయాలని, రాబోయే ఎన్నికల్లో మంచిర్యాల నియోజకవర్గంలో బిజెపిని గెలిపించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు. నీతి నిజాయితీకి మారుపేరైన రఘునాథ్ రావును గెలిపించి, అభివృద్ధికి బాట వేయాలన్నారు. అదే విధంగా ప్రజలందరికీ ముందస్తు బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు వీరమల్ల హరిగోపాల్ రావు, కోశాధికారి గుండా ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేముల మధు, బిజెపి నాయకులు మోటపల్కుల సతీష్, పాంచాల రమేష్, గడమల్ల చంద్రయ్య, బాణాల రత్నం, సుధాకర్, గోలి మునిప్రసాద్, పసులోటీ సత్యం, పసుపునుటి వెంకటేష్, నల్ల ఆనంద్ పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌ను కలిసిన ఘన్ముక్ల యువత



వీణవంక-అక్టోబర్ 08(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రప్రణాళికసంఘ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను మండలంలోని ఘన్ముక్ల గ్రామ యువకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వారు వినోద్‌కుమార్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సోషల్‌మీడియా కన్వీనర్ మహ్మమద్ నసీరొద్దిన్, సంగ శ్రీనివాస్, మల్లేష్, విజయ్ కాంత్,గాజుల శ్రీనివాస్, రాకేష్, అజయ్, కొమురయ్య లు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఆత్మగౌరవసభకు తరలివెళ్లిన నాయకులు



వీణవంక-అక్టోబర్ 08(మనం న్యూస్): మం డలంలోని ఎలుబాక గ్రా మం నుండి ముదిరాజ్ సం ఘం నాయకులు పోలు రాజు ఆధ్వర్యంలో ఆదివా రం సికింద్రాబాద్ లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరుగుతున్న టువంటి ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున ముదిరాజ్ సంఘం నాయకులు, కులస్తులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పోలు రాజు మాట్లాడుతూ ముదిరాజ్‌లను అణగదొక్కుతూ రాజ్యాంగప్రతిఫలా లు అందకుండా చట్టసభలో సరియైన ప్రాతినిధ్యంలేకుండా ముదిరాజ్ జాతిని నిర్వీర్యంచేశారని,రానున్న రోజుల్లో ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

# ధర్మరక్షణ కొసమే భజరంగ్ దళ్ ఏర్పాటు

**- హిందూ సాంప్రదాయాన్ని కాపాడుకోవడం లక్ష్యం**

**- విశ్వహిందూ పరిషత్ సంఘటన కార్యదర్శి యాదిరెడ్డి**



గోదావరిఖని, అక్టోబర్ 8 (మనం న్యూస్): దేశంలో ధర్మరక్షణ కోసమే భజరంగ్ దళ్ ఆవిర్భవించిందని, ప్రతి ఒక్కరూ చట్టపరిధిలో ఉంటూ దేశ వ్యతిరేక శక్తులతో పోరాడి, ధర్మం విజయం సాధించే విధంగా ముందుకు సాగాలని విశ్వహిందూ పరిషత్ సంఘటన కార్యదర్శి ముడుపు యాదిరెడ్డి, భజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ ముష్క్ సంపత్ యాదవ్ పిలుపు నిచ్చారు. ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి భజరంగదళ్ ఆధ్వరంలో శౌర్యజాగరణ యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర శివాజీ నగర్, లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ మీదుగా రాజస్థాన్ భవన్ వరకు జరిగింది. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదం, ఏర్పాటు వాదం, కులతత్వం, లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పేరుతో హిందూ సమాజంపై దాడులు జరుగుతున్నాయని, హిందూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు దేశ వ్యతిరేక, జాతి వ్యతిరే క కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్ యువజన విభాగమైన బజరంగ్ దళ్ కార్యకర్తల సంఖ్యను పెంచు కుంటూ సంఘవ్యతిరేక, దేశ వ్యతిరేక శక్తులను తిప్పి కొట్టాలని సూచించారు. శౌర్యజాగరణలో వీరుల పరాక్రమాలను వివరించి వారిలో శౌర్యాన్ని నింపి కార్యోన్ముఖులుగా సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలని, ప్రతి గ్రామానికి బజరంగ్ కమిటీ ఉండాలని, ఈ కమిటీల ద్వారా మతమార్పిడులను అరికట్టాలని పేర్కొన్నారు. గోరక్షణ, ఆలయాల రక్షణ, సంస్కృతి, సాంప్రదాయాల రక్షణ, ముఖ్యంగా వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న లవ్ జిహాద్ ముస్లింల వలలో పడుతున్న హిందూ అమ్మాయిల లవ్ జిహాద్ ప్రేమ కార్యక్రమాలను నిలుపుదల చేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, మన హిందూ అమ్మాయిలను కాపాడుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు మూఢం సురేందర్, నగర కార్యదర్శి మేడగోని రవీందర్, గిరిదారి లాల్, రాటి కొండపర్తి లింగన్న, గోపిక శ్రీనివాస్, మునుకుంట్ల శ్రీనివాస్, అడిగొప్పుల రాజు, శివ, సట్లపల్లి అనిరుద్, దేవీ లక్ష్మయ్య, శ్రీనివాస్, అనిల్, రమేష్, సంతోష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### సేవా భారతి, రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ సహకారంతో

# కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన నలుగురు మహిళలు



మంచిర్యాల, అక్టోబర్ 8 (మనం న్యూస్): రఘునాథ్ వెరబెల్లి ప్రోత్సాహంతో నలుగురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు మంచిర్యాలలోని సేవా భారతి, రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ పొందిన నలుగురు మహిళలు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. వారిని ఫౌండేషన్ దాత, మంచిర్యాల బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి అయన కార్యాలయంలో ఆదివారం ఆ నలుగురికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన మంచిర్యాల జిల్లా బెజ్జాల గ్రామ మహిళ వేముల విష్ణు, ఎర్రగుంట పల్లె గ్రామానికి చెందిన జనగామ మల్లేశ్వరి, నాగంపేట్ గ్రామానికి చెందిన కావేరి లక్ష్మి, మంచిర్యాలకు చెందిన మందపెల్లి అశ్వితలున్నారు. ఈ నలుగురు మహిళలు పేద కుటుంబం నుండి వచ్చిన మహిళలు కావడం విశేషం. వీరికి ఉచితంగా శిక్షణ, భోజనం, వసతి ఇచ్చి వారికి కావలసిన మెటీరియల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో శిక్షణ తీసుకొని ఒకరు సివిల్ కానిస్టేబుల్ గా, ముగ్గురు ఏఆర్ కానిస్టేబుల్ గా, సెలెక్ట్ కావడం జరిగిందని, మంచిర్యాల యువతి యువకులకు మా ఫౌండేషన్ ఎల్లప్పుడు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని రఘునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ నెస్ ట్రైనర్ ప్రభాకర్, బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

## నిరుపేద క్యాన్సర్ పేషెంట్‌కు ఆర్థిక సాయం



గోదావరిఖని, అక్టోబర్ 8 (మనం న్యూస్): నిరుపేద క్యాన్సర్ పేషెంట్ కు యుఎస్ఏ కు చెందిన సహృదయ ఫౌండేషన్ బాధ్యులు ఆదివారం వైద్యం కోసం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఎన్టిపిసి పరిధిలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన వెంకటాచారి గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెల రమేష్ యుఎస్ఏకు చెందిన సహృదయ ఫౌండేషన్ బాధ్యులు బిందు తాడివాకకు తెలుపగా వెంటనే స్పందించి వెంకటాచారికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా బిందు సందేశం పంపుతూ తెలంగాణలో నిరుపేద కుటుంబాలకు మా సేవలు ప్రతినెల కొనసాగిస్తామని, నీడతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, నాయకులు బొడిగే భరత్ గౌడ్, గోపగోని నవీన్ గౌడ్, బొల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హోంశాఖమంత్రి మహమూద్ అలీని బర్తరఫ్ చేయాలి



వీణవంక-అక్టోబర్ 08 (మనం న్యూస్): రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీని బిఆర్ఎస్ ప్రభుత్వం వెంటనే బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ సాహెబ్‌హుస్సేన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ హమూద్ అలీ వంటి మంత్రి క్యాబినెట్‌లో ఉండడం సిగ్గుచేటు అన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు హోంశాఖ మంత్రి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం ఇవ్వడానికి వ్యక్తిగత సిబ్బందిని అడుగగా తెలువదు అనడంతో వెంటనే మంత్రి అలీ అతనిపై చెయిచేసుకోవడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. వెంటనే మంత్రి అలీపై వివిధ సెక్షన్‌ల కింద కేసునమోదు చేయాలని లేని పక్షంలో పోలీస్‌శాఖపై ప్రజలకు నమ్మకం పోతుందని ,పోలీస్ శాఖవారి ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు భరోసా

### లద్నాపూర్‌లో లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

రామగిరి,అక్టోబర్ 08,మనం న్యూస్ : రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన చిప్ప సత్యనారాయణ,కామ సాయి కిరణ్,గుండ కుమార్ ప్రయిట్ ఆసుప్రతిలో చికిత్స పొంది పెద్దపల్లి చికిత్స పొంది పెద్దపల్లి జిల్లా జడ్పీచైర్మన్ పుట్ట మధుకర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేసుకోగా,చిప సత్యనారాయణకి 18,000,కామ సాయి కిరణ్‌కి 12,500,గుండ కుమార్ 40,000 రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాగా ఇట్టి సీఎం ఆర్ ఎఫ్ చెక్కును మంథని నియోజకవర్గ బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్,మంథని మాజీ శాసనసభ్యులు,పెద్దపల్లి జిల్లా జెడ్పిచైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడికెల విజయ శ్రీనివాస్ ,ఎంపిటిసి మేడగోని ఉమ రాజయ్య,మండల సోషల్ మీడియా ఇంచార్జీ బర్ల కుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మల అశోక్,గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు పెద్దపల్లి సంతోష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రోడ్డ శ్రీనివాస్,వెల్పుల కుమార్, పులి బాపు,రామిండ్ల సునీల్,కట్టిగోల్ల రాంచందర్,ముడుసు రాయమల్లు, అక్క పాక ఓదెలు,పందిల్ల సాగర్,ఎండీ జానీ,పోరాడి రమణ రెడ్డి,నల్ల అనిల్,బేతు సాగర్,రత్న అశోక్,చిప్ప సతీష్,చిప్ప శ్రీకాంత్,కొత్తపల్లి బిక్షపతి,మెరుగు సంతోష్,నేరెళ్ళ హరీష,శీలివేరి సంతోష్,శీలివేరి ఓదెలుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## చిరుతల రామాయణ పట్టాభిషేక మహోత్సవం



సుల్తానాబాద్,అక్టోబర్ 08,మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ గ్రామంలో చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు;ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు ఏగోలపు సదయ్యగౌడ్,పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామస్థులు,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి

### పల్ల అపర్ణ సురేష్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో జిల్లా అధ్యక్షులు కోలేటి రమేష్



సుల్తానాబాద్,అక్టోబర్ 08,మనం న్యూస్ : ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోలేటి రమేష్ అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ ఆర్యవైశ్య భవన్‌లో నూతనంగా జిల్లా మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికైన పల్ల అపర్ణ సురేష్‌ల ప్రమాణ స్వీకారోత్సవ సభ జరిగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా కోలేటి రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి,ఉమ్మడి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగల వెంకట నారాయణ,జిల్లా ఎన్నికల అధికారి కొమురవెల్లి రాజేందర్,రాష్ట్ర నాయకులు మొగిలపల్లి కృష్ణమూర్తి,జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పెద్ది వెంకటేష్,జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి పద్మ,కోశాధికారి శ్రావణిలు పాల్గొన్నారు.స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు మాదురి ప్రసాద్,అనగం వెంకట్రాజం,చకిలం మారుతి,అల్లంకి సత్యనారాయణ,పల్ల మురళీధర్,శివనాత్రి ప్రసాద్,పల్లా శ్రీనివాస్,కాసం సత్యనారాయణ,అల్లంకి హరీష్,ఎల్లంకి రాజన్న,మహిళా నాయకులు రామిడి హాసిని,పల్లా వనిత,బాదం వాణి,అల్లంకి స్వాతిలు ప్రమాణ స్వీకారోత్సవ సన్మాన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ మహిళలు ఇంటికి పరిమితం కాకుండా రాజకీయంలోను రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఆర్యవైశ్య సంఘం నాయకులు,సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య మహిళా జిల్లా అధ్యక్షురాలు పల్ల అపర్ణ సురేష్ దంపతులను ఘనంగా సన్మానించారు.



## ఆరవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ ప్రారంభోత్సవం

సుల్తానాబాద్,అక్టోబర్ 08,మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని ఆరోవార్డులో ఆదివారం రోజు సీసీ రోడ్డు నిర్మాణానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్‌గౌడ్, వార్డు కౌన్సిలర్ వరప్రదీప్‌తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలకు కేటాయించిన ఒక కోటి రూపాయల నిధుల నుంచి 5 లక్షల రూపాయలతో ఈ సీసీ రోడ్డు నిర్మాణం కానుందని తెలిపారు. వార్డు కౌన్సిలర్ వరప్రదీప్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ సీసీ రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తిచేస్తామని అన్నారు. పుచ్చు ఇంటి ముందు నుంచి మొదలై అన్వర్ మట్టన్ షాప్ మీదుగా వెళ్లి మోరి అవతల వరకు ఈ రోడ్డు నిర్మాణం జరుగనుందని వివరించారు. ఎప్పటి నుంచో ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎంతో నాయకులకు విన్న వించుకోవడం జరిగిందనీ,కేవలం ప్రారంభోత్సవ కార్యక్రమం చేసి మర్చి పోయారని,ఇన్నాళ్ళ తర్వత రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టడం పై,చైర్‌పర్సన్ ముత్యం సునీతరమేష్‌గౌడ్ తో పాటు,వార్డు కౌన్సిలర్ వరప్రదీప్‌కు వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,అన్వర్,ముబారక్,నూరద్దిన్,ఖలీల్,మల్లయ్య,ఎల్ రావు,మధు,హైదర్,నన్ను తో పాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులలో రాజకీయ చైతన్యం రావాలి



మంథని,అక్టోబర్ 08,మనం న్యూస్ : 57 ఉపకులాల దళితులలో రాజకీయ చైతన్యం రావాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ నాయకుడు బైరి వెంకటేష్ అన్నారు.ఆదివారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు రాష్ట్రవ్యాప్తంగా 57 ఉపకులాలుగా 23 లక్షల జనాభా కలిగి ఉన్నప్పటికి రాజకీయంగా చైతన్యం లేకపోవడంతో అభివృద్ధి ఫలాలు అందటం లేదని వారు వాపోయారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి 57 ఉపకులాలను గుర్తించి దళితులకు 50 శాతం రిజర్వేషన్ వర్తించేలా చూడాలన్నారు. గృహలక్ష్మీ నిర్మాణ పథకం 3 లక్షల రూ.ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూమ్,విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లేకుండా నవోదయ పాఠశాలలో ప్రవేశం కల్పించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేలా చేయాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గడ్డం మారుతి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాణాల రాజారామ్,సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్‌లో చేరిన పలువురు యువకులు



సుల్తానాబాద్,అక్టోబర్ 08,మనం న్యూస్ : పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామానికి చెందిన గణేష్ యూత్ సభ్యులు గులాబీ గూటికి చేరారు. వీరిలో చీకటి సందీప్,బత్తిని ప్రశాంత్,బత్తిని అనిల్,మెట్టు సాయి,వివేక్,మెట్టు శ్రీకాంత్ ,కోట ఆదర్శ్,రంగు సందీప్,బండారి నాగరాజు,కూరెల్ల శరత్,పూరెల్ల సాయి,పూరెల్ల విశ్వంత్,కోట రంజిత్,కోట అభిలాష్,కోట ఆకాష్,కోట కమలాకర్,కోట విజయ్,గంగాధరి,శ్రీకాంత్,గుడి కందుల,సాయి కుమార్, ఉతకం నాగరాజు,చెవుల శ్యామ్,బిజిలి సాయి,లకు పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కండువా కప్పి భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్)లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, పెద్దపల్లి మండల యూత్ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మణ్,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మంథని,అక్టోబర్ 08,మనం న్యూస్ : మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుందనీ అందులో భాగంగా 900 కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క సారక్క పేరు మీద గిరిజన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నారనీ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేసి ఒక చరిత్ర నిర్ణయం బిజెపి పార్టీ నాయకులు తీసుకున్నారని అన్నారు. 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకీ సాధ్యం కాని మహిళ బిల్లును ప్రవేశపెట్టి చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్ కల్పించి మహిళ శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారనీ ఆయన అన్నారు. వెనుకబడిన తరగతుల జీవితాల్లో వెలుగు నింపేలా 18 చేతి వృత్తి కులాలకు విశ్వాకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. చేతి వృత్తుల జీవితాలను మెరుగుపరచడానికి ప్రధాన మంత్రి దేశాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే విధంగా బిజెపి పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు.



రానున్న రోజుల్లో తెలంగాణ అభివృద్ధికి ప్రజలు బిజెపికి పట్టం కట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన రసమయి



తిమ్మాపూర్, అక్టోబర్ 8 (మనం న్యూస్): తిమ్మాపూర్ మండలం మక్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను ఆదివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ భవనం, మహిళా సమైక్య భవనం, వైకుంఠ ధామాన్ని ప్రారంభించి, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఎంపిటసి సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్



మందమర్రి, అక్టోబర్ 8 (మనం న్యూస్): మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుతి నగర్‌లోని ఒక ఇంటిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. పట్టణంలోని కట్ట అంజి అనే వ్యక్తికి చెందిన ఇంటిలో ఆయనతో పాటు 9 మంది వ్యక్తులు పేకాట ఆడుతుండగా పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి 20వేల170 రూపాయల నగదు, మూడు బైకులు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని వారి మీద కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## కోచ్ రాజిరెడ్డిని సన్మానించిన పోలీసు శాఖలో ఎంపికైన అభ్యర్థులు



హుజురాబాద్ టౌన్, అక్టోబర్ 8 (మనం న్యూస్): పోలీసు శాఖలో ఇటీవల ఉద్యోగాలు పొందిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు తమకు శిక్షణ ఇచ్చిన కోచ్ కొన్ని రాజిరెడ్డిని ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోలీసు ఉద్యోగం పొందిన వారు మాట్లాడుతూ తమకు అథ్లెటిక్స్ ఇతర అంశాలలో ఉచితంగా కోచింగ్ ఇచ్చి మాలో ధైర్యాన్ని నింపి ఉద్యోగం సాధించేలా కష్టపడిన రాజిరెడ్డిని సన్మానించడం తమ అదృష్టమన్నారు. కన్న తల్లిదండ్రులు, గురువులు కోచును గుర్తుపెట్టుకుంటామని ఉద్యోగంలో మంచి క్రమశిక్షణతో పని చేస్తామని పోలీసు ఉద్యోగార్థులు సుంకరి సంజయ్, ఎండి. ఫైజల్, సుంకర అనిల్ కుమార్, ఎండి.వసీం అక్రమ్, బండి శేష్‌కుమార్, మెరుగు హరీష్ లు అన్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉద్యోగం పొందిన ఆరుగురు యువకులను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్, సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, మతిన్, కొరిపాక సారయ్య, శిల్పి శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి, విద్యానంద్, వేణు, ముక్క రమేష్, పాక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే దివాకర్ రావు

లక్షెట్టిపేట్, అక్టోబర్ 8 (మనం న్యూస్): క్రిస్టియన్ మైనారిటీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్ రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని శిలువ గుట్ట ప్రాంతంలో నూతన క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి వర్గం, కుటుంబానికి మేలు జరుగేలా ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రతి క్రిస్మస్ పండుగకు క్రిస్టియన్స్ కు ప్రభుత్వం అండగా సహకారం అందిస్తున్నదని గుర్తు చేశారు.అంతేకాకుండా మండలంతో పాటు నియోజకవర్గంలోని అన్ని చర్చి కోసం పలు రకాల సహాయ, సహకారాలు, వివిధ పనులు కూడా చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ, అందరికి న్యాయం చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని ఆయన వెల్లడించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం క్రిస్టియన్స్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు. కమ్యూనిటీ భవన్ తో అన్ని రకాల శుభాకార్యాలు చేసుకోవచ్చని ప్రజలకు మేలు జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పలు చర్చిల ఫాథర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పసుపు బోర్డు ప్రకటనతో బిజెపి శ్రేణుల సంబరాలు



మెట్‌పల్లి, అక్టోబర్ 8 (మనం న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటును ప్రకటించడాన్ని హర్షిస్తూ మోడీ, ఎంపి ధర్మపురి అరవింద్‌లకు కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ శాస్త్రీ విగ్రహం ఎదుట జాతీయ రహదారిపై పసుపు చల్లుకుంటూ పటాకులు పేల్చి ఘనంగా సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాంబారి ప్రభాకర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెల నవీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు,కౌన్సిలర్ చెట్లపల్లి మీనా, జిల్లా కార్యవర్గ సభ్యులు గంప శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సుంకేటి విజయ్, జిల్లా అధికార ప్రతినిధి బొడ్ల నరేష్,బిజెపి పట్టణ అధ్యక్షుడు కుడుకల రఘు, కిసాన్ మోర్చా, జిల్లా కార్యవర్గ సభ్యులు లోలపు అనిల్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షురాలు మద్దెల లావణ్య,మహిళా మోర్చా అధ్యక్షురాలు పుల్ల సౌజన్య, బిజెపి కార్యదర్శి ఏద్దలాపురం కుమార్,కోమిరెడ్డి శేషు, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఆర్మూర్ రంజిత్, ప్రధాన కార్యదర్శి కలిగుట శ్రీకాంత్, కార్యదర్శి భీమనాతి విజయ్,రమణ, శ్రావణ్,బబ్లు,తదితరులు పాల్గొన్నారు.



## నడిపెల్లి అసమర్థత వల్లనే నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడింది

### జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 8 (మనం న్యూస్): మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అసమర్థత వల్లనే నియోజకవర్గం వెనుకపడిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్ ఆరోపించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పూదరి ప్రభాకర్, అశోక్ తేజలతో కలిసి ఆయన మాట్లాడుతూ మళ్లీ ఎన్నికలు సమీపించడంతో బిఆర్ఎస్ నాయకులు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు హడావుడి గా చేస్తున్నారని విమర్శించారు. మంత్రి హరీష్ రావు మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే వల్ల చెడ్డపేరు ఉందని, రాబోయే ఎన్నికల్లో ఓటమి పాలు అవుతారనే సంకేతాలను హైదరాబాద్ లో చెప్పగా ఇప్పుడు ఇక్కడకు రాష్ట్ర మంత్రులు వచ్చి ఇంద్రుడు, చంద్రుడు అంటూ పొగడడం విచారకరమన్నారు. మంచిర్యాల టూటౌన్ అభివృద్ధి చెందిందని ఆప్రాంత బిఆర్ఎస్ కౌన్సిలర్ పచ్చి అబద్ధాలు ఆడడం తగదని సూచించారు. ఈ ప్రాంతాన్ని ఎక్కడ అభివృద్ధి పరిచారు పరిచారో ప్రజలకు చూపెట్టాలని మీరు చేసిన అభివృద్ధి ప్రజలకు గ్రహిస్తున్నారన్నారు. ఓవర్ బ్రిడ్జి కట్టాలని మెజార్టీ ప్రజలు సంతకాల ద్వారా కోరితే రాజకీయ దురుద్దేశ్యముతో అండర్ బ్రిడ్జి నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వారు ఆరోపించారు. 100 ఫీట్లు, 60 ఫీట్ల రోడ్ విస్తరణ ఎందుకు చేపట్టడం లేదని ఆయన నిలదీశారు. ఎమ్మెల్యే దివాకర్ రావుకు నియోజకవర్గం అభివృద్ధి పై భవిష్యత్ ప్రణాళిక లేదని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు ఉప్పలయ్య, ఉపనాయకుడు వేములపల్లి సంజీవ్,మజీద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,ఎస్సిసెల్ జిల్లా అధ్యక్షుడు,కౌన్సిలర్ రామగిరి భానేశ్,బిసి సంగం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్, మహిళ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు గజ్జెల హేమలత,మైనారిటీ పట్టణ అధ్యక్షుడు నజీర్,పట్టణ ఉపాధ్యక్షుడు జోగుల సదానందం,సింగతి మురళి, బెల్లంకొండ మురళి, నాగేశ్వరరావు,అజర్, పత్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మనం
నిజామాబాద్
కామారెడ్డి

# వీర జవాన్‌కు అశ్రునివాళి



### - జనసంద్రంగా అంతిమయాత్ర

### - సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు

నిజామాబాద్, అక్టోబర్ 8 (మనం న్యూస్)ః నిజామాబాద్ జిల్లా సాలూర మండలం కుమ్మన్ పల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ (32) మృతదేహం ఆదివారం ఉదయం స్వగ్రామానికి చేరుకుంది. సిక్కిం రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా తీస్తా నది ఉధృతరూపం దాల్చి సంభవించిన వరదల్లో లాన్స్ నాయక్ హోదాలో పని చేస్తున్న ఆర్మీ జవాన్ గంగాప్రసాద్ గల్లంతై మృతి చెందిన విషాద ఘటన చోటుచేసుకుంది. గల్లంతైన జవాన్ల ఆచూకీ కోసం జరిపిన గాలింపు చర్యల్లో గంగాప్రసాద్ మృతదేహం గురువారం లభ్యమవగా, మృతదేహానికి పోస్టుమార్ధం నిర్వహించిన మీదట ప్రత్యేక విమానంలో హైదరాబాద్ కు తరలించారు. అక్కడి నుండి ఆదివారం ఉదయం స్వగ్రామమైన కుమ్మన్ పల్లికి ఆర్మీ జవాన్ పార్థీవదేహం చేరుకుంది. సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ శివారు నుండి కుమ్మన్ పల్లి వరకు వేలాది మంది అంతిమ యాత్రలో పాల్గొని వీర జవాన్ కు అశ్రు నివాళులర్పించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, ఆర్మీ ఆఫీసర్లు, ఇతర ఉన్నతాధికారులు అంత్యక్రియల్లో పాల్గొని గంగాప్రసాద్ పార్థీవదేహం పై పుష్పగుచ్చాలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అంతకుముందు బాధిత కుటుంబ సభ్యులను కలెక్టర్ ప్రభృతులు పరామర్శించి ఓదార్చారు. కాగా, గంగాప్రసాద్ అంతిమ యాత్ర బోధన్ నుండి కుమ్మన్ పల్లి వరకు ఇసుక వేస్తే రాలనంతగా అశేష జనవాహినితో నిండిపోయి రహదారి మొత్తం జనసంద్రంగా మారింది. గంగా ప్రసాద్ అమర్ హై నినాదాలు హోరెత్తాయి. త్రివర్ణ పతాకాలు చేతబూని



వేలాది మంది స్వచ్ఛందంగా మోటార్ సైకిళ్లపై ర్యాలీగా అంతిమ యాత్రలో పాల్గొని వీర జవాన్ కు కన్నీటి వీడ్కోలు పలికారు. దారి పొడుగునా రోడ్డుకు ఇరువైపులా చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా కులమతాలకు అతీతంగా బారులు తీరిన ప్రజలు వీర జవాన్ పార్థీవదేహంపై పూలు చల్లుతూ అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు. అమర్ రహే గంగాప్రసాద్, జోహార్ గంగాప్రసాద్ నినాదాల నడుమ అంతిమ యాత్ర సాగింది. జవాన్ గంగాప్రసాద్ మృతదేహానికి ఆర్మీ అధికారులు సైనిక లాంఛనాలతో నివాళులర్పించారు. గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. అంత్యక్రియల్లో అదనపు డీసీపీ జయరాం, జిల్లా సైనిక సంక్షేమ ఇంచార్జ్ అధికారి రమేష్, బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వేల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## గంగారెడ్డి సేవలు మరువలేం

### రాజ్యసభ సభ్యులు సురేష్‌రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 8 (మనం న్యూస్)ః ఆర్మూర్, బాల్ కొండ ప్రాంతానికి ఆలూరు గంగారెడ్డి చేసిన సేవలు మరువలేనివని రాజ్యసభ సభ్యులు కెఆర్.సురేష్ రెడ్డి అన్నారు. ఆలూరు మండల కేంద్రంలో ఆదివారం ఆలూర్ గంగారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని అతని కుమార్తె విజయభారతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ గంగారెడ్డిని పార్టీల కతీతంగా ప్రతి ఒక్కరు అభిమానిస్తారన్నారు. టిడిపి, బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా డిసిసిబి డైరెక్టర్, గ్రామ సర్పంచ్‌గా ఎనలేని సేవలు చేశారన్నారు. ఆయన మృతి చెంది ఏడాది గడుస్తున్నా ప్రజలు మరవడం లేదన్నారు. జీవించి ఉన్నంతకాలం గంగారెడ్డి ప్రజల కోసం తర్వాత పని చేశారన్నారు. అంతకుముందు ఆలూర్ గంగారెడ్డి విగ్రహావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గంగారెడ్డి, దినేష్ చారి, సుదర్శన్ రావు, రమేష్ యాదవ్, సందుల చిన్న భూమన్న, అబ్బి గంగారాం, సొసైటీ మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్, మాజీ సర్పంచ్ రాంపూర్ గంగాధర్, దేగాం యాదగిరి, హరీష్ రెడ్డి, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కరీంనగర్, అక్టోబర్ 8 (మనం న్యూస్)ః కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ అల్లునూర్ లో ఆదివారం రజక సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభులను ఎన్నుకున్నట్లు రజక సంఘం గ్రామశాఖ అధ్యక్షులు తోర్తి సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యక్షులు గా తోర్తి రాములు, ప్రధాన కార్యదర్శి గా తోర్తి రాజయ్య, పున్నం అశోక్, కార్యదర్శిగా ఉల్లెంగుల మల్లయ్య, కోశాధికారిగా తోర్తి అరవింద్, కార్యవర్గ సభ్యులుగా తోర్తి రాజయ్య, మునిగంటి అజయ్‌లను సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ రజక సంఘం అభివృధి కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తామన్నారు. అన్ని విధాలుగా సంఘం అభివృద్ధి చెందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు సముచిత స్థానం బిజేపితోనే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి



మంథని,అక్టోబర్ 08,మనం న్యూస్ ః మంథని మండలం లోని ఎక్లాస్‌పూర్ బెస్తపల్లి, గ్రామాలకు చెందిన పలువురు ఇతర పార్టీ మహిళలు సుమారు 80 మంది మండల అధ్యక్షులు విరబోయిన రాజేందర్,మహిళ మోర్చా మండల అధ్యక్షురాలు బోసెల్లి మౌనిక ఆధ్వర్యంలో బిజె పి పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సునీల్‌రెడ్డి మాట్లాడుతూ మంథని ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ అనడానికి ఈ చేరికలే నిదర్శనమని అన్నారు. బిజెపి పార్టీతోనే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం సాధ్యం అని అన్నారు. మంథని ప్రాంత ప్రజలు ఒక్కసారి మార్పును కోరుకావాలని బిజెపి నాయకులు కోరారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలు మంథనికి చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా సునీల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేణి క్రాంతికుమార్,మండల ప్రధాన కార్యదర్శి ఆరె ఓదెలు,మండల కోశాధికారి ఎల్క సదానందంతో పాటు బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసితోనే కార్మికుల సమస్యల పరిష్కారం



మందమర్రి, అక్టోబర్ 8 (మనం న్యూస్)ః కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం ఒక్క ఏఐటియుసి యూనియన్ తోనే సాధ్యపడుతుందని ఏరియా సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం స్థానిక యూనియన్ కార్యాలయంలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై ఆయన చర్చించారు. అనంతరం కాంట్రాక్టు కార్మికుల కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా రవికుమార్, కార్యదర్శిగా శ్రీకాంత్, ఆర్గనైజర్‌గా కె.స్వామి, సెక్రటరీగా సంతోష్, తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వెల్ది ప్రభాకర్ రాయమల్లు, కుమారస్వామి, సారయ్య, బాలకృష్ణ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.